సముద్రాలలో మాట్లాడుతున్న వొడితెల సతీశ్‌కుమార్

సముద్రాలలలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సతీశ్‌కుమార్

అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి

- వొడితెల సతీశ్‌కుమార్
- బ్రహ్మరథం పట్టిన మహిళలు
- మంగళహారతులతో ఘన స్వాగతం

కోహెడ, నవంబర్ 19 : మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, మరోమారు ఆశీర్వదించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. ఆదివారం మండలంలోని సముద్రాల నాగసముద్రాల బత్తులవానిపల్లి, బస్వాపూర్, ఆరెపల్లి, పోరెడ్డిపల్లి, గుండారెడ్డిపల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోయతుమ్మెద, ఎల్లమ్మ వాగుల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగునీటి కొరత లేకుండా చేశామన్నారు. పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, జిల్లా నాయకులు నాగరాజు మధుసూదన్‌రావు, కొక్కుల సురేశ్, కర్ర రవీందర్, తిప్పారపు శ్రీకాంత్, పిల్లి మాధవి, పూల విజయ, కన్నం లక్ష్మి, రాజు, కొడముంజ మల్లవ్వ, బానోత్ సరోజన, ఎడబోయిన సత్తయ్య, తిరుపతిరెడ్డి, కనకయ్య, అశోక్‌రెడ్డి, జాలిగాం శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

సముద్రాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- ఉద్యమ పార్టీకి అండగా నిలవాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని రేగొండకు చెందిన 65మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని కన్నారం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువ నేత వొడితెల ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ పార్టీకి అండగా నిలుస్తున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్లు వేయకూడదన్నారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేస్తే తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వందేండ్లకు వెనక్కి వెళ్తుతున్నదన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగమన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి, మెలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, నాయకులు పెండెల ఐలయ్య, వేముల శ్రీనివాస్, మూల సూర్యారెడ్డి, గంగాధరి రాజయ్య పాల్గొన్నారు.

రసమయికి మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 19 : బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలో జరగనున్న కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ముత్తన్నపేటలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ కవిత, నాయకులు

మడదలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 19 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. ఆదివారం మండలంలోని మడద, గాంధీనగర్ గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిత్యం ప్రజల బాగోగుల గురించి ఆలోచించే గొప్ప నాయకుడు సతీశ్‌కుమార్ అని, మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ భూక్యా మంగ తదితరులు

బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

-ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ భూక్యా మంగ

అక్కన్నపేట, నవంబర్ 19 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. ఆదివారం మండలంలోని మల్లంపల్లి, మోత్కులపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మల్లంపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ...కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు 3 గంటల పాటు ఇస్తున్నదన్నారు. బీజేపీకి అధికారం ఇస్తే కులాల మధ్య చిచ్చు పెట్టి ఆగం చేస్తన్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదన్నారు. ఎన్నికలప్పుడే వచ్చి పోయే పార్టీలను నమ్మితే మోసపోయి గోసపడుతామన్నారు. 60 ఏండ్లలో ప్రతిపక్ష పార్టీలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసి చూపించిందన్నారు. అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలన్నారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యే విశేష సేవలందించారని కొనియాడారు. నియోజకవర్గానికి పుష్కలంగా నిధులు తీసుకువచ్చారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలంగా మారనున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రం, వేముల శ్రీనివాస్, ఎల్పుగొండ రవీందర్, సంపత్, గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

హుస్నాబాద్ పట్టణం ఐదోవార్డులో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిపక్షాల మాటలకు ఎవరూ మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి, పెరుక భాగ్యారెడ్డి, గూళ్ల రాజు, జనగామ రత్నమాల, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, బీఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, పూదరి రవీందర్ గౌడ్, బండి పుష్ప, పచ్చిమట్ల ప్రతిభ, మిల్కూరి రవీందర్, దొంతరబోయిన శ్రీనివాస్, నమిలికొండ రాజు, చెన్నబోయిన దేవేందర్, మ్యాకల ఓదెయ్య పాల్గొన్నారు.

సతీశ్‌కుమార్‌కు కోహెడ ముదిరాజ్‌ల మద్దతు

కోహెడ, నవంబర్ 19 : మండల కేంద్రంలో ఆదివారం ఏఎంసీ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, సర్పంచ్ పేర్యాల నవ్య ఆధ్వర్యంలో గ్రామ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమావేశంలో ముదిరాజ్‌లు అందరూ ముక్తకంఠంతో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతు ప్రకటించారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు